# న్యాయ నిర్ణేతలకు విన్నపం (ప్రాధమిక పాఠశాలలు)

1. డ్రాయింగ్ పోటిని మొదట నిర్వహించవలయును. డ్రాయింగ్ పోటి జరుగుతూ ఉండగా తరగతికి హాజరయిన పిల్లలందరి పేర్లు 'న్యాయ నిర్ణేతల పత్రం' లోని ప్రోఫోర్మానందు వ్రాసుకుని ఉంచుకోవాలి. పిల్లలందరికీ సరిపడు క్రేయాన్లను ముందుగానే ఇవ్వడం జరిగింది కావున లైన్ డ్రాయింగ్ షీట్ (1 నుండి 3 తరగతులకు) / తెల్ల కాగితం (4,5 తరగతులకు) ఇచ్చి పోటి మొదలుపెట్టవచ్చు.
2. తదుపరి 4 మరియు 5 తరగతుల వారు వ్రాత పరీక్ష నిర్వహించవలెను. వ్రాత పరీక్షకు పిల్లలను దూరం దూరంగా పరీక్ష పద్ధతిలో కూర్చోపెట్టవలయును. వ్రాత పరీక్ష పూర్తయిన తరువాత వాటిని కరక్షన్ చేసి మార్కులు వేయవలసిందిగా క్లాసు టీచర్ను కోరవలెను.
3. తదుపరి వరుసగా మిగిలిన అంశాలన్నింటిని నిర్వహించవచ్చు. వీటిని నేర్వహించునప్పుడు పిల్లలను అర్థచంద్రాకారంలో కూర్చుండపెట్టిన సైన్స్ ప్రయోగాలు మొదలుగున్నవి అందరు చూచుటకు వీలగును మరియు క్రమశిక్షణతో పిల్లలు ఉందురు. ప్రోఫోర్మాలో వ్రాసుకున్న పేర్లను వరుసగా పిలుచుచూ అన్ని పోటిలలో పాల్గొనే ఆవకాశం అందరు పిల్లలకు ఇవ్వవలయును.
4. సృజనాత్మక కృత్యముల పోటిలో బొమ్మలు లేదా వివిధ నమూనాలు తయారుచేయుటలో పిల్లలే వాటిని తయారు చేసారా లేదా ఇంటిలో పెద్దవారెవరైనా తయారు చేసారా తెలుసుకోవాలి. పేరెవరైనా తయారుచేసిన వాటిని పరిగణలోనికి తీసుకోరాదు.
5. ఒకటి లేదా రెండు రోజుల ముందుగా నిర్వహింపబడిన పరుగు పందెం ఫలితాలను క్లాస్ టీచర్ను అడిగి నోట్ చేసుకోవలెను. కరెక్షన్ అయిన తదుపరి (4,5 తరగతులకు) వ్రాత పరీక్ష మార్కులను (మొదటి 5 లేదా 6 స్థానాల వరకు) ప్రోఫోర్మా లో నోట్ చేసుకోవలయును. ఇక అన్ని పోటీల మార్కులు నోట్ అయిన తదుపరి ప్రతి అంశంలో మొదటి రెండు స్థానాల విద్యార్థుల పేర్లను బహుమతుల పేజిలో వ్రాయవలెను. వ్రాత పరీక్షలో మార్కులను బట్టి మరియు పరుగు పందెంలోను ముందుగ నిర్వహించిన ఫలితాలను బట్టి మొదటి రెండవ స్థానాల పేర్లను వ్రాయుదుము. మిగిలిన అంశాలలో మొదటి రెండు బహుమతులను నిర్ణయించేటప్పుడు వీలయినంత ఎక్కువ మంది పిల్లలకు బహుమతులు వచ్చేటట్లు చూడవలయును. ఒక్కో అంశం లో సుమారుగా ఒకే ప్రతిభ కనబరచిన విద్యార్థులున్నప్పుడు, ఇతర అంశములలో బహుమతులు రాని వారికి ఆవకాశం ఇవ్వవలయును. ఇక అన్ని అంశములలో మొదటి రెండవ బహుమతుల పేర్లు వ్రాయడం పూర్తి అయినప్పుడు మిగిలిన విద్యార్థులకు పార్టిసిపేషన్ బాగున్న ఏదేని అంశంలో 'ప్రోత్సాహక బహుమతి' ఇవ్వవచ్చును. ఒక్క అంశంలో కూడా మొదటి రెండవ బహుమతులు రాని పిల్లలకు మాత్రమే ప్రోత్సాహక బహుమతులు ఇవ్వవలయును.
6. అక్కడి వీలును బట్టి జడ్జిగా వ్యవహరించు వ్యక్తి ఏ నిర్ణయం తీసుకున్నా, ఆ నిర్ణయం మాత్రమే చెల్లును. పాఠశాల ఉపాధ్యాయులు గాని, క్రియ కో-ఆర్డినేటర్ గాని బహుమతులు నిర్ణయించే విషయంలో కలగచేసుకోరు.